
03-04-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 193 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి






## జనగణనతో పాటు కులగణన చేపట్టాలి

2 లో

**42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే కేంద్రానికి ఎందుకు**

**బిసిల గొంతుక వినిపించడానికే బిసి సంఘాల ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసాం**

బిసిల గొంతుక వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభా తెలియకుంటే రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయని, స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వేదికగా బిసి సంఘాలు ధర్నా చేపట్టాయి. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ధర్నాలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మీడియాతో ప్రసంగించారు. రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకవచ్చామని సిఎం పేర్కొన్నారు. రిజర్వేషన్ల అంశానికి శాశ్వత పరిష్కారం లభించాలని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని, జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందన్నారు. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారని రేవంత్ కొనియాడారు.




## టీటీడీలో మనం ధర్మకర్తలం నిమిత్తమాత్రులం

- టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి
- తిరుమలలో సేవలు బాగుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది
- అభివృద్ధి పనుల పేరుతో డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టొద్దు
- టీటీడీలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం
- వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి
- అనుభవజ్ఞుల పేరుతో అవసరం లేకపోయినా పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు
- త్వరలో JEO, CVSO, SVBC చైర్మన్, BIRRD డైరెక్టర్‌ల నియామకం
- ప్రక్షాళన వందశాతం జరగాల్సిందే...ఏ స్థాయిలోనూ మినహాయింపులు లేవు



2 లో

- అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్ నిర్మాణం...60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- ప్రతిసేవపై భక్తుల ఫీడ్‌బ్యాక్...త్వరలో వాట్సాప్ సేవలు
- సచివాలయంలో నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



## సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్లకు కేసీఆర్ కసరత్తు

**జయభేరి, మెదక్, ఏప్రిల్ 2**

ఈ నెలలో భారత రాష్ట్ర సమితి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్లకు కసరత్తు మొదలుపెట్టింది. గత కొన్ని రోజుల నుంచి బీఆర్ఎస్ చీఫ్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ నేతలతో భేటీ అవుతున్నారు. ఇటీవల తెలంగాణ భవన్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశమై అసెంబ్లీలో పార్టీ వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. తాజాగా సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు చెందిన BRS నేతలతో మాజీ సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు.కేటీఆర్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న BRS పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా

...మిగతాది 2 లో



## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ


2 లో

## వక్ఫ్ బిల్లుపై సుదీర్ఘ చర్చ



2 లో

- లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు 2025ను ప్రవేశ పెట్టిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు
- ప్రభుత్వం ఏ మత సంస్థలోనూ జోక్యం చేసుకోబోదు
- వక్ఫ్ బిల్లులో భాగం కాని అంశాలపై మీరు ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించారు



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**జయభేరి, బెంగళూరు, ఏప్రిల్ 2**

గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి,

...మిగతాది 2 లో

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు



2 లో

- పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు
- మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది
- వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్

3 లో

# విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులపై లాఠీఛార్జ్, తీవ్ర ఉద్రిక్తత
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని విరమించుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**జయభేరి, హైదరాబాద్ :**

బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ హాల్ యందు పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ...రాష్టంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ భూముల విషయంలో మొండిగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ భూములను కార్పోరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలి. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురి విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం అంటూ ఒక వైపు చెబుతూ, మరోవైపు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంది. విద్యార్థి



హక్కులను కాలరాస్తూ... వారి స్వేచ్ఛను హరించే ప్రక్రియ చేపట్టింది.
అమ్మకం పెట్టిన భూమిని యూనివర్సిటీ అవసరాల కోసం ఉపయోగించాలని, భవిష్యత్ విద్యార్థి అవసరాల కోసం, పరిశోధనల కోసం, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలి కానీ, కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టేదానికోసం కాదని ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. యూనివర్సిటీ మొత్తం పోలీసుల వలయంలో చిక్కుకున్నది. తక్షణమే పోలీస్ బలగాలను వెంటనే వెనక్కి పిలవాలని, జెసిబిలు, బుల్డోజర్లు వెనక్కి వెళ్లిపోవాలని, ప్రభుత్వ భూమిని వెంటనే యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్, అరుణ్, హరీష్, సందీప్, కృష్ణ, సాయి, వెంకటేష్, శ్రావణి, ఆకాష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల పై లాఠీచార్జి అమానుషం

- ప్రజాస్వామ్యాన్ని పరిహాసమాడుతున్న కాంగ్రెస్
- గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 02 :**

తమ చుట్టూ ఉన్న ప్రకృతిని, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ పోరాటం నిర్వహిస్తున్న హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1969 తెలంగాణ పోరాట ఫలితంగా ఏర్పాటైన హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని ప్రభుత్వం అమ్మాలనుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తు చేసే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటైన హెచ్ సి యూ భూములను లాక్కోవాలని చూస్తున్నారో చెప్పాలన్నారు. అత్యంత సహజసిద్ధంగా ఏర్పాటైన అడవిని అందులో తలదాచుకున్న వన్యప్రాణులని లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పగలు రాత్రి తేడా లేకుండా బుల్డోజర్లను దింపి వాటిని చెల్లాచెదురు చేయడం తెలంగాణ ప్రజలందరి హృదయాలను కలిచి వేస్తుందన్నారు. చంద్రబాబు హయాంలో తన అనుచరుడు బిల్లీ రావుకు కట్టబెట్టిన ఈ 400 ఎకరాల భూమిని ఆ తర్వాత ఏర్పాటైన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో బిల్లీ రావు సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేస్తే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అప్పటి నుండి సుప్రీం కోర్టులో ఆ భూమిని కాపాడుకునేందుకు వాదనలు వినిపిస్తూ వచ్చాయన్నారు.కేసీఆర్ హయాంలో ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుది తీర్పు రాగానే ప్రభుత్వం ఆ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణం అన్నారు. హైదరాబాద్ నగరంలో జీవవైవిద్యానికి నెలవైన ఈ భూమిని కాపాడాల్సిన ప్రభుత్వమే నేడు కార్పొరేట్లకు అప్పగించడం మూర్ఖత్వమన్నారు. గత కొన్ని రోజులుగా అటు విద్యార్థులు ఇటు పౌర సమాజం జీవవైవిధ్యం కాపాడాలని పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా రాత్రింబవళ్లు వందలాది జెసిబి లతో చెట్లను తీసివేస్తూ వన్యప్రాణుల్ని చెదరగొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీది ద్వంద వైఖరిని ఒక వైపు అధినాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు చేస్తుంటే తెలంగాణలో మాత్రం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందన్నారు. గతంలో రోహిత్ వేముల మృతి సందర్భంగా హెచ్ ఈ కు విచ్చేసి హక్కుల కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ ఇవాళ అదే హెచ్ సి యూ విద్యార్థుల్ని గొడ్డులను బాదినట్టు బాదుతుంటే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుంటే ఇక్కడ గల్లీ కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ భూముల్ని కార్పొరేట్లకు పంచుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విద్యార్థుల చమటతో అధికారంలోకి వచ్చిందో నేడు అదే విద్యార్థుల నెత్తురు కళ్ళ చూస్తుందన్నారు. ప్రభుత్వం నడపడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అప్పు పుట్టడం లేదనే సాకుతో తెలంగాణ ఆస్తుల్ని అమ్మేందుకు సిద్ధపడిందన్నారు గతంలో భూముల అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎక్కడ దొరికితే అక్కడ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుందన్నారు. అత్యంత ప్రజాస్వామ్య యుతంగా తమ నిరసనను తెలియజేస్తూ పశుపక్షాదుల పైన తమ కరుణను చూపిన హెచ్ సి యు విద్యార్థుల మీద కాటిన్యాన్ని ప్రదర్శిస్తూ లాఠీచార్జి చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ఏడో గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానిని మర్చిపోయి ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో బుల్డోజర్ రాజ్యాన్ని నడిపిస్తుందన్నారు. అందిన కాడికి లూటీ ఎదురిస్తే లాఠీ ఇదే సిద్ధాంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందని దీనిని తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో వీటికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్

- మాట ఇచ్చా.. పని చేసి చూపించా... కార్పొరేటర్ బన్నాల
- చిల్కానగర్ డివిజన్ లోని ఇందిరా నగర్ లో వాటర్ బోరు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో మార్చి 20వ తారీకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన మంచినీళ్ళ బోరు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బోర్ పనులను పర్యవేక్షించడం జరిగింది, అనంతరం బిగించిన వాటర్ బోర్ స్విచ్ ఆన్ చేసి బోర్ ను ప్రారంభించడం జరిగింది, బోర్ లోంచి వచ్చిన నీళ్లను చూసి కాలనీవాసులు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇందిరానగర్ కాలనీలో వేసవికాలంలో కాలంలో మంచినీళ్లకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని చెప్పిన కాలనీ వాసులకు బోరు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారంగా ఈ ఎండాకాలంలో వారికి నూతన బోర్ వేయించి వారి సమస్య తీర్చినందుకు సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎండా కాలంలో మంచి నీళ్లకు ఎంతో ఇబ్బంది పడుతున్న సమయాన ఈ బోరు వేయించినందుకు వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్కి ఇన్స్పెక్టర్ కేదార్, కాలనీ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, ఫోటో బాలు, కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జై బాపు జై బీమ్ జై సంవిధాన్

**జయభేరి, కోదాడ :**

ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై బీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం అనంతగిరి మండలం గొండ్రియల, కొత్తగూడెం గ్రామాలలో ప్రారంభమైంది. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఉత్తమ్ పద్మావతి ఆదేశాలతో జై బాపు జై బీమ్ జై సంవిధాన్ హుజుర్ నగర్, కోదాడ నియోజక వర్గాల సమన్వయ కర్త, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిధిగా ఈ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య ముత్తినేని మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జాతి పిత మహాత్మా గాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఆ నాటి కాంగ్రెస్ పార్టీ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారి కృషిని ప్రజల కి వివరించడం యాత్ర ఉద్దేశం అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత, దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు మరో ప్రక్క ప్రతీ రోజు బడుగు, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ఈ యాత్ర సాగుతుందన్నారు. గత పదమూడు నెలలుగా రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రత్యేకించి కోదాడ హుజూర్నగర్ ప్రాంతం లో ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి వారి జీవితాలను ఈ ప్రాంత ప్రజలకి అంకితం చేసి వారు చేసిన అభివృద్ధి పలాలను, ఫలితాలను గ్రామ గ్రామానికి తెలియజేసీ ప్రజలందరిని ఏకం చేయడమే ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు. అనంతరం కోఆర్డినేటర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు.. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, సీనియర్ నాయకులు ఈదుల కృష్ణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్, మండల కార్యదర్శి నెల్లూరి వెంకటప్పయ్య, గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్, మందపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్యా రవి, కొత్తగూడెం గ్రామ శాఖ భూక్య బాబురావు, కలకొండ నాగేశ్వరరావు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సైదులు, ఏపూరి జ్ఞానానందం, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

- స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**జయభేరి, ఎల్బీనగర్ :**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రిని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాత్రి సమయంలో వచ్చే రోగులకు సరిగ్గా వైద్యం అందిస్తున్నారా లేదా అని అత్యవసర సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేరు అని అడిగి తెలుసుకున్నారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు, ఎప్పటికప్పుడు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు, రోగుల ఆహార విషయంలో మరియు చికిత్స ప్రక్రియలో ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయని అక్కడున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది, రాత్రి సమయంలో వచ్చే పేషంట్లకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన చికిత్సను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు మూత్రశాలలు శుభ్రపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, సిస్టర్ సంధ్య, తదితరులు ఉన్నారు.

## బీసీ బిల్లుకు చట్టబద్దత కల్పించాలి

- డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దర్నాలో పాల్గొన్న టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నేతలు డిల్లీ జంత మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీ.పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 02:**

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటుచేసిన పరకాల లో ఈ నెల 4వ తేదీన లలిత కన్వెన్షన్ హాల్ జరిగే పరకాల నియోజకవర్గం జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు హనుమకొండ, వరంగల్ పిడి డిఅర్డిఓలు, పరకాల అర్డిఓ, పరకాల ఏసిపి, పరకాల ఎంపిడిఓ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ , మాజీ ఎంపిటిసి పర్నేం మల్లారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకు రాజు, బొమ్మ కంటి చంద్రమౌళి, ఇనుగల రమేష్, మడికొండ సంపత్, ఏకు బొబ్బిలి, మంద టోనీ, మచ్చ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో వృద్ధురాలు మృతి



**జయభేరి, ఏప్రిల్ 2:**

ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట సమీపంలో చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన శివమ్మ (70) అనే వృద్ధురాలు శామీర్ పేట బస్టాప్ వద్ద బస్సు ఎక్కడానికి యత్నించగా బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో శివమ్మ కిందపడిపోయింది. దీంతో బస్సు ముందు టైర్ ఆమెపై దూసుకుపోవడంతో శివమ్మ అక్కడిక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖలో ప్రేమోన్మాది దాడి

- యువతి, తల్లిపై దాడి

**జయభేరి, విశాఖపట్నం:**

మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమోన్మాది దాడి ఘటన జరిగింది.
స్వయంకృషి నగర్ దగ్గర ప్రేమోన్మాది తల్లి కూతురుపై కిరాతంగా కత్తితో దాడి చేసి పరారైయాడు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సంఘటన జరిగినట్లు సమాచారం. ఘటనలో గాయపడిన యువతి దివ్య కి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దాడిలో కూతురుకు అడ్డొచ్చిన తల్లి లక్ష్మి( 43) మృతి చెందింది. నిందితుడు నవీన్ ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. దీపిక డిగ్రీ చదువుకొని ఇంటిదగ్గర ఖాళీగా ఉందని తెలుస్తుంది. మధురవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలపై సుప్రీం మండిపాటు

✍ జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరపు లాయర్ల వాదనలు విన్నది. (బుధవారం) నాడు స్పీకర్ తరపున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది.

విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరపు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. 'ఒక రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులపై మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఎలా ఇస్తుంది. స్పీకర్ కు రాజ్యాంగం విశేష అవకాశాలు కల్పించింది. వాటిని కోర్టులు హరించకూడదు. స్పీకర్ నిర్ణయం



తీసుకున్నాక కోర్టులు దానిపై న్యాయసమీక్ష చేపట్టే అవకాశం ఉంటుంది.

కానీ పలానా సమయానికి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు కోర్టులు చెప్పడం భావ్యం కాదు. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే సూచనలు పాటించాలా.. లేదా అనేది విశేష అధికారం స్పీకర్లకు ఉంటుంది' అని ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు.

స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు.ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది.



## గుడి అభివృద్ధి కోరకు విరాళం

✍ జయభేరి, పీ ఏ పల్లి :

పీ ఏ పల్లి మండలం అజ్మా పురం గ్రామం లో శ్రీ కోదండ రామలింగేశ్వర స్వామి గుడి అభివృద్ధి కోరకు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తనవంతుగా 10116/రూపాయిల విరాళం ఇవ్వడం జరిగినది. కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించి శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమం లో అజ్మా పురం గ్రామ మాజీ సర్పంచ్ ఆదిరాల నాగేష్, PACS డైరెక్టర్ చారీ, రామకృష్ణ, గ్రామ పెద్దలు,గుడి కమటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జాతీయ ఆటీజం అవగాహన సదస్సు




✍ జయభేరి, పరవాడ:

పరవాడ భవిత కేంద్రంలో ప్రపంచ జాతీయ ఆటీజం అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ దివ్యాంగ విద్యార్థులకు సుమారుగా 25 బస్ పాసులు వరకు జారీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారిణి జి. సాయి శైలజ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆటిజం గురించి జాగ్రత్తలు అవగాహన కల్పించారు.విద్యార్థుల బస్ పాస్ల జారీ కోసం అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి సి హెచ్ ధనలక్ష్మి, వై వి ఎస్ కుమార్లు విచ్చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్, బస్ పాసులు జారీ చేయడంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, భవిత ఉపాధ్యాయులు టి కుమారి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం పంపిణీ



✍ జయభేరి, వర్గల్, ఏప్రిల్ 02 :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తునికల్ప గ్రామంలో ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలందరికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని దేశంలోనే ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు , కుండ గళ్ళ గణేష్, వర్గల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి గౌడ్, సీనియర్ నాయకులు విద్య కుమార్ గౌడ్, శ్రీరామ్ నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, కార్యకర్తలు సహదేవ్, శ్రీను, వెంకటేష్, రాజు, తదితరులు.

## ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు ను కలిసిన కాంగ్రెస్ నేతలు



✍ జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 02 :

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ ఇండస్ట్రీస్,అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావుతో కలిసి గజ్వేల్ నియోజకవర్గ సమస్యలపై చర్చించడం జరిగింది..కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని,కార్యకర్తలందరికీ అండగా ఉంటానని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, చిటుకుల మహిపాల్ రెడ్డి, కావేరి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, కొమ్ము విజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సల్మాన్, మహబూబ్, నందకుమార్, నరేష్, శ్యామ్ తదితరులున్నారు.

## బండి రజనీని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




✍ జయభేరి, పరకాల, ఏప్రిల్ 02:

హసన్ పర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి పరామర్శించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు లు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ బృందం రజిని కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై. సతీష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ వీరేందర్, నయీం, రవి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, కే యూ అధ్యక్షులు ప్రశాంత్, ఇంచార్జి జెట్టి రాజేందర్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవంకు భారీ ఏర్పాట్లు

✍ జయభేరి, పరవాడ:

పరవాడ గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక రామాలయం వద్ద పందిరి రాట వేశారు. అనంతరం రామాలయంలో విశేషమైన పూజలు జరిపి ఈ తెలుగు కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఉదయం నుండి శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా జరుగుతుంది అని తెలియజేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం,సాయంత్రం గ్రామ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య కోలాటం తో స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాలలో ఎవన్మంది భక్తకోటి ప్రజలు అందరూ పాల్గొని శ్రీ సీతారాముల కృపకటాక్ష విక్షణాలు పొందాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండలం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి, పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమా,ఉపసర్పంచ్ బండారు రామారావు, మాజీ ఉప సర్పంచ్, వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు, నాయుకులు రెడ్డి శ్రీనివాస రావు, పైల రామచంద్రరావు, వార్డు మెంబర్ గండి ఈశ్వరరావు,పయిల అప్పారావు,రాజాన రమణ, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు రామ్‌కీ ఫౌండేషన్ సువర్ణావకాశం

- రైల్వే ఉద్యోగ శిక్షణ కొరకు రామ్‌కీలో ఉచిత శిక్షణ కార్యక్రమం

✍ జయభేరి, పరవాడ:

రైల్వేలో ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రామ్‌కీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ గ్రీన్‌ల్యాండ్స్ సంస్థలు ఉచితంగా అందించనున్నాయి. ఈ మేరకు ఆయా సంస్థల ప్రతినిధులు ఎం.వి.రామిరెడ్డి, గద్దె భాస్కర్, ప్రొఫెసర్ లక్ష్మీకుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు గ్రూప్ డి పరీక్ష ద్వారా ఖాళీలు భర్తీ చేయనున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఇదో సువర్ణావకాశమని ఈ నెల 5వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శ్రీధర్ సీసీఎఫ్ సంస్థ నేతృత్వంలో 34 నెలలపాటు హైదరాబాదులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని అన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలుల్లో వంద మార్కులకు నిర్వహించే అర్హత పరీక్షను 90 నిమిషాల్లో రాయాల్సి ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థులు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలిగ్రామ్ గ్రూపును ఫాలో కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు రామ్ కీ ఫౌండేషన్ ప్రతినిధి 9515658033 తో సంప్రదించవచ్చు అని అన్నారు.



# దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు

- వేసవిలో ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి
- దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

✍ జయభేరి, కొండమల్లెపల్లి :

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసి చలివేంద్రం కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.బస్ స్టాండ్ వద్దనున్న చలివేంద్రం కేంద్రాన్ని ఆర్టీసీ డియం రమేష్ బాబు ప్రారంభించారు. దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండటం,చుట్టు ప్రక్కల మండలాల ప్రజలతో నిత్యం రద్దీగా ఉండటంతో ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,కొండమల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, రిపోర్టర్ రాము, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,ఇస్లావత్ సురేష్ నాయక్,కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులపై లాఠి ఛార్జ్ ను ఖండించిన గాజుల

✍ జయభేరి, పరకాల ఏప్రిల్ 02:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాన్ని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ తీవ్రంగా ఖండించారు. విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థిని, విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడటానికి, పర్యావరణాన్ని రక్షించడానికి ఎంతటి పోరాటానికైనా భారతీయ జనతా పార్టీ ముందుంటుందని ఆయన స్పష్టం చేసారు.

## కనిగిరిలో రిలయన్స్ ప్లాంట్...



✍ జయభేరి, ఒంగోలు, ఏప్రిల్ 2:

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో సీబీజీ ప్లాంట్‌కు మంత్రి నారాలోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ప్రతినిధులతో కలిసి సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమాల్లో నారా లోకేష్ పాల్గొన్నారు. అంతకు ముందు దివాకరపల్లికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు.దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న ప్లాంట్ ద్వారా ఏపీకి రూ.65 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ఆ మొత్తంతో 500 వరకు సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని అధికారులు తెలిపారు. రిలయన్స్ సీబీజీ ప్లాంట్ దేశంలోనే తొలి ప్రాజెక్టు కావడం విశేషం.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. గ్రీన్ ఎనర్జీతోనే భవిష్యత్ అని సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ సీబీజీ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను సేకరించి హరిత, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ఈ ప్లాంట్ ఒక రోజుకు 22 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. నిరుపయోగంగా భూమిని గ్రీన్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం వినియోగిస్తామని అధికారులు తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కి, మంత్రి లోకేష్, ఏపీ సీఎస్ విజయానంద్ స్వాగతం పలికారు. అనంతరం రిలయన్స్ బృందంతో కలిసి కనిగిరి బయలుదేరారు. కనిగిరిలోని దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ ఏర్పాటు చేయనున్న సిబిజి ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటామని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుతో గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.



# చిన్నోడు డిప్యూటీ సీఎం, పెద్దోడు ఎమ్మెల్సీ..ఇద్దరిదీ ఒకే తీరు..

మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో ఈ స్థాయికి చేరుకోగా ఆయన బాటలో నడుచుకుంటూ వచ్చిన మెగా హీరోలు ఇప్పుడు మంచి పొజీషన్‌లో ఉన్నారు. చిరంజీవి తర్వాత ఆ స్థాయికి ఎదిగిన హీరో అంటే పవన్ కళ్యాణ్ అని చెప్పవచ్చు. సినిమాలతో సంబంధం లేకుండా ఆయనకి రెండు తెలుగు రాష్ట్రాలలో ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. చిరంజీవి చిన్న తమ్ముడిగా పేరు తెచ్చుకున్న పవన్ కళ్యాణ్ ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పవన్ ఎన్నికల్లో గెలిచి తర్వాత అన్నా వదినల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ సమయంలో సురేఖ తన మరిదికి కాస్ట్లీ పెన్ ని కానుకగా అందించారు. ఇక చిరంజీవి పెద్ద తమ్ముడు నాగబాబు శాసన మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కూడా డైరెక్ట్‌గా చిరంజీవి ఇంటికి వచ్చి అన్న వదినల ఆశీర్వాదం తీసుకున్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన కొణిదెల నాగబాబు గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో, కూటమిలో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం శాసన మండలి చైర్మన్ సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. శాసన మండలి సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత నాగబాబు.. తన అన్నా వదినల ఆశీర్వాదం తీసుకున్నారు. నాగబాబుని చిరంజీవి, సురేఖ దంపతులు పూల మాలతో సత్కరించారు. తమ్ముడిని సత్కరించిన ఫొటోలని చిరంజీవి తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ... ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడి (MLC)గా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులతో అన్నయ్య, వదిన అని రాసుకొచ్చారు. అన్నా తమ్ముళ్ల బంధాన్ని చూసి మెగా ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. ఇక నాగబాబుకి సినీ ఇండస్ట్రీకి సంబంధించిన ప్రముఖులు, పలువురు రాజకీయ నాయకులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా, నాగబాబు.. తన సతీమణితో కలిసి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కూడా కలిసారు.

# అన్ని ప్రశ్నలకు సమాధానం!



ఈ ఏడాది మొత్తం వరుస సినిమాలతో బిజీబిజీగా గడపనున్నారు అగ్ర హీరో ఎన్టీఆర్. ఇప్పటికే తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రం 'వార్ 2' షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. త్వరలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం సిద్ధమవుతున్నారు. 'దేవర 2' సైతం ఈ ఏడాదిలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. సోలో హీరోగా ఎన్టీఆర్ కెరీర్‌లోనే 'దేవర' బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దీంతో సీక్వెల్‌పై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. దర్శకుడు కొరటాల శివ ప్రస్తుతం ఈ స్క్రిప్ట్‌పై తన టీమ్‌తో పనిచేస్తున్నారు. ఇదిలావుండగా ఇటీవల 'దేవర' సినిమా జపాన్ రిలీజ్ నేపథ్యంలో అక్కడకు వెళ్లి అభిమానులను కలుసుకున్నారు ఎన్టీఆర్. స్థానిక మీడియాతో కూడా ముచ్చటించారు. ఈ నేపథ్యంలో 'దేవర 2' గురించి ఆయన ఇచ్చిన అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది. ఈ సీక్వెల్‌లో వర పాత్ర గురించి ప్రేక్షకులు ఎక్కువగా తెలుసుకుంటారని, అసలు దేవరకు ఏమైంది అనే బ్యాక్‌స్టోరీకి సమాధానం కూడా సీక్వెల్‌నే ఉంటుందని, అనేక ప్రశ్నలకు సమాధానంగా రెండో భాగం నిలుస్తుందని ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఈ తాజా అప్‌డేట్‌తో సీక్వెల్ ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.




# గుడ్ న్యూస్.. ప్రభాస్ హీరోయిన్

సినిమాల కన్నా కూడా వివాదాలతోనే ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది సంజనా గల్రాని. అప్పుడెప్పుడో 14 ఏళ్ళ కింద ప్రభాస్ హీరోగా పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన 'బుజ్జిగాడు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయింది. ఈ సినిమాకి ముందే కన్నడ మర్డర్ రీమేక్‌లో నటించి సంచలనం రేపింది సంజన. అందులో 80 శాతం న్యూడ్‌గానే నటించి హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో మల్లికా శరావత్ కంటే ఎక్కువగానే అందాలు ఆరబోసి సెక్సీ ఇమేజ్ సొంతం చేసుకుంది. బుజ్జిగాడు తర్వాత పలు తెలుగు చిత్రాలలో నటించి అలరించింది సంజన. తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకోని సంజనా కన్నడలో మాత్రం ఓ రేంజ్ స్టార్‌డమ్ సంపాదించింది. అయితే సినిమాల కంటే కూడా ఈమె డ్రగ్స్ కేసుతోనే ఎక్కువగా ఫేమస్ అయిపోయింది. డ్రగ్స్ కుంభకోణంలో ప్రధాన నిందితురాలుగా పట్టుబడి జైలుకు కూడా వెళ్లి వచ్చింది. ఇక 2020లో సైలెంట్‌గా వివాహం చేసుకుంది సంజన. పాషా అనే డాక్టర్‌ను రహస్యంగా పెళ్లి చేసుకొని అందరికి షాక్ ఇచ్చింది. లాక్ డౌన్ సమయంలో పెళ్లి చేసుకున్న ఈ జంట ఈ విషయాన్ని మాత్రం బయటికి చెప్పలేదు. పెళ్లి తర్వాత గ్రాండ్‌గా రిసెప్షన్ అరేంజ్ చేయాలని అనుకున్నప్పటికీ.. లాక్ డౌన్ వల్ల సాధ్యం కాలేదని తెలిపింది. సంజనా సినిమాలకి దూరమైన సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా సంజనా గల్రాని సోషల్ మీడియా ద్వారా గుడ్ న్యూస్ పంచుకుంది. తాను రెండో సారి తల్లి కాబోతున్నట్టు ప్రకటిస్తూ బేబి బంప్ ఫోటోలు షేర్ చేసింది. కొత్త వెలుగు మీ జీవితంలో శాంతి, శ్రేయస్సు ఆనందాన్ని తీసుకురావాలని అనుకుంటున్నాను. ఈ పండుగ నాకు చాలా ప్రత్యేకం. ఎందుకంటే మా కుటుంబంలోని కొత్త సభ్యుడు అతి త్వరలో మాతో చేరాలని మేము ఎదురు చూస్తున్నాము. దయచేసి మీ ప్రార్ధనలు, ఆశీర్వాదాలు నా పై ఉంచండి. ఈ నూతన సంవత్సరంలో మీరు కోరుకున్నదంతా సాధించండి అంటూ సంజనా పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్..

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.







# రాజమౌళి శేఖర్ కమ్ముల మధ్య తేడా ఇదేనట..

టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్ రాజమౌళి, శేఖర్ కమ్ముల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ ఇద్దరు డైరెక్టర్స్ కూడా వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని అలరిస్తూ ఉంటారు. ఈ ఇద్దరు దర్శకుల గురించి టాలీవుడ్ సీనియర్ నటుడు రాజీవ్ కనకాల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ కనకాల ఇప్పటిదాకా తను వర్క్ చేసిన ప్రముఖ టాలీవుడ్ దర్శకుల వర్కింగ్ స్టైల్ గురించి చెబుతూ అందరి దృష్టిని ఆకర్షించారు. రాజమౌళి గురించి మాట్లాడిన ఆయన.. తనకు కావలసిన ఔట్పుట్ వచ్చేదాకా సంతృప్తి చెందరు. అతను పచ్చి చేప లాంటి వాడు. బండకేసి పులస మొత్తం తీసేస్తారు.
నేను ఎందుకు వచ్చానా అని వాడు ఫీలయ్యేలా చేస్తాడు రాజమౌళి. ప్రతి విలన్, హీరో కూడా ఆయనతో సినిమా చేసిన తర్వాత చాలా సంతోషపడతారో. రాజమౌళి ప్రతి సన్నివేశాన్ని వివరిస్తారు. అయిన అర్థం కాకపోతే ఆయనే యాక్ట్ చేసి చూపిస్తారు. అంత గొప్పోడు రాజమౌళి. మిగతావాళ్లు ఎక్స్ప్లెయిన్ మాత్రమే చేస్తారు అని రాజమౌళిని ఆకాశానికి ఎత్తాడు రాజీవ్.. ఇక మరో ప్రముఖ డైరెక్టర్ వినాయక్ తొందరగా షాట్ తీసి ఆర్టిస్టులను వెళ్లిపోమంటారని, ఆయనతో పని ఫాస్ట్‌గా అయిపోతుందని చెప్పుకొచ్చారు. రాఘవేంద్రరావు యాక్టర్ల కాన్ఫిడెన్స్ ని బాగా బూస్ట్ చేస్తారు. స్క్రిప్ట్‌లో ఉన్నట్లుగా కాకుండా మీరు ఎలా అనుకుంటున్నారో అలా చేయండి అని అంటారు. అది బాగుంటే తీసుకుంటారు...లేదంటే అందులో ఆయనకు నచ్చినంత వరకు ఉంచి మళ్లీ షూట్ చేసుకుంటారు. ఆయన మేకింగ్ స్టైల్ చాలా విభిన్నంగా ఉంటుంది అని రాజీవ్ కనకాల అన్నారు. ఎదుటి వారు ఏం చేసినా నిరాశ పరచకుండా బాగుంది అంటారు. ఇంకాస్త బెటర్‌గా చేస్తే బాగుంటుందని చెబుతారు. ఆయన మాటలతో ప్రతి ఒక్కరి కాన్ఫిడెన్స్ పెరుగుతుంది అని రాజీవ్ అన్నారు. ఇక శేఖర్ కమ్ముల చాలా కూల్ గా వర్క్ చేయించుకుంటారని రాజీవ్ కనకాల చెప్పుకొచ్చారు. శేఖర్ కమ్ములకి కోపం అనేది రాదు. తనకి కావల్సింది వచ్చేదాకా ఓపికగా ఉంటారు. మోహమాటంగా షూట్ చేస్తారని వెల్లడించారు. కాగా, రాజీవ్ నటించిన తెలుగు వెబ్ సిరీస్ 'హోమ్ టౌన్' ఈ శుక్రవారమే అంటే ఏప్రిల్ 4న ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్ కొడుకును విదేశాలకు పంపి, ఉన్నత చదువులు చదివించాలని కలలు కనే మిడిల్ క్లాస్ తండ్రి స్టోరీ ఆధారంగా నడుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు రాజీవ్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com